# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

మంగళవారం 3 అక్టోబర్ 2023
TUESDAY, OCTOBER 3, 2023

SANGAREDDY

పేజీలు PAGES : 12




రామాయంపేటలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి హరీశ్‌రావు, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

# మాటిచ్చాం.. నిలబెట్టుకున్నాం

**'ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాం.** రామాయంపేటను రెవెన్యూ డివిజన్ చేశాం. సీఎం కేసీఆర్‌ను ఒప్పించి ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఎట్టకేలకు సాధించారు.' అని ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సోమవారం రామాయంపేట రెవెన్యూ డివిజన్‌ను ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పలువురు లబ్ధిదారులకు గృహలక్ష్మి మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 45 కోట్లు నిధులు మంజూరు చేశామని, త్వరలోనే పనులు పూర్తవుతాయన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ గద్దెనెక్కుతారని, న్యాయం చేసే వారికే పట్టం కట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ప్రాంత ప్రజల ఏండ్ల కల నెరవేరిందని, సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుకు జీవిత కాలం రుణపడి ఉంటానని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు.

- రామాయంపేట, అక్టోబర్ 2

- ప్రజల కోసమే రామాయంపేటను రెవెన్యూ డివిజన్ చేశాం
- త్వరలో అన్ని శాఖల కార్యాలయాలు ఏర్పాటు
- మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.45 కోట్ల నిధులిచ్చాం
- దేశంలో ఎక్కడా లేని పథకాలు రాష్ట్రంలో అమలు
- అన్ని వర్గాలకు సీఎం కేసీఆర్ ప్రాధాన్యం
- ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి కృషి ఫలించింది
- మూడో సారి బీఆర్‌ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం ఖాయం
- ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- పండుగలా రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఏర్పాటు
- ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలతో సందడి
- భారీ బైక్ ర్యాలీతో మంత్రికి స్వాగతం పలికిన బీఆర్‌ఎస్ శ్రేణులు



కొల్లూర్‌లో లబ్ధిదారుకు పట్టా పత్రాలను అందజేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ భూపాల్‌రెడ్డి

# అర్హులందరికీ డబుల్ ఇండ్లు

- పేదల సొంతింటి కల నెరవేర్చడమే సీఎం కేసీఆర్ లక్ష్యం
- పారదర్శకంగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు అందజేస్తున్నాం
- రాజకీయాలకతీతంగా లబ్ధిదారుల ఎంపిక
- ఇప్పటికే లక్ష ఇండ్లు కట్టించాం..అవసరమైతే మరో లక్ష కట్టిస్తాం
- అర్హులందరికీ దశలవారీగా కేటాయిస్తాం
- కొల్లూర్‌లో ఒక డబుల్ బెడ్‌రూమ్ ధర రూ.70లక్షలు
- గేటెడ్ కమ్యూనిటీలకు దీటుగా నిర్మించాం
- రూపాయి ఖర్చులేకుండా సొంతిల్లు

- కాంగ్రెస్, బీజేపీ వాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దు
- పశుసంవర్ధక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్
- కొల్లూర్‌లో లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పట్టాలు అందజేత

8

**'ప్రతి పేదవాడి సొంతింటి కలను** సీఎం కేసీఆర్ నెరవేస్తున్నారు. రూపాయి ఖర్చులేకుండా లక్షలు విలువచేసే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను ఉచితంగా అందిస్తున్న ఘనత ఆయనకే దక్కింది'. అని పశుసంవర్ధక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరులో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పట్టాలను సోమవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డితో పాటు హైదరాబాద్‌కు చెందిన ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇండ్ల కేటాయింపు పారదర్శకంగా చేపడుతున్నామని, రాజకీయాలు, కులమతాలతో సంబంధం లేకుండా కంప్యూటర్ డ్రా ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి ప్రాజెక్టు దేశంలో ఎక్కడైనా ఉంటే చూపించాలని సవాల్ విసిరారు. ఇప్పటి వరకు లక్ష డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కట్టించామని, అవసరమైతే మరో లక్ష కట్టించేందుకు సిద్ధమన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చే ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దని, ప్రజల కోసం పనిచేసే బీఆర్‌ఎస్‌కు మళ్లీ పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.

-పటాన్‌చెరు/రామచంద్రాపురం, అక్టోబర్ 2



అందోల్: ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న చౌటకూర్ కాంగ్రెస్ నాయకులు

# అభివృద్ధిని చూసే చేరికలు

- తెలంగాణ మోడల్‌ను రాష్ట్రాలన్నీ మెచ్చుకుంటున్నాయి
- సీఎం కేసీఆర్ హయాంలో అన్ని రంగాల అభివృద్ధి
- అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్
- బీఆర్‌ఎస్‌లో చేరిన చౌటకూర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కార్యకర్తలు
- పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే
- భవిష్యత్తులో మరిన్ని చేరికలుంటాయని వెల్లడి

3



రామాయంపేట పట్టణంలో మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి గజమాలతో ఘన స్వాగతం పలుకుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

# జాతిపితకు ఘన నివాళి

- మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు